నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 9 ఏప్రిల్ 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ఇంటింటికే రేషన్ ఎక్కడ జగనన్న .....



ఇంటింటికి బియ్యం పంపిణీ చేయకుండా సెంటర్ లలో పంపిణీ చేస్తున్న వాహనం దృశ్యం.



మర్రిపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరూపయోగం గా నిలిచిపోయిన బియ్యం పంపిణీ వాహనం దృశ్యం.

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్)** ప్రతి ఒక్క పేదవానికి ఇంటింటికి రేషన్ బియ్యం పంపుతామని రేషన్ తరలించు బండ్లు కు వందల కోట్లు దారపోసి కొనుగోలు చేసిన ప్రభుత్వం ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయాల్సింది పోయి లక్ష్యం నీరుగారి పోతున్న పట్టించుకున్న పాపాన పోలేదు. కొన్ని బండ్లు నిలిచి పోయి జనం రేషన్ షాప్ ల వద్ద బారులు తీరుతున్న పట్టించుకోవడం లేదు. రెండు, మూడు షాపు లకు ఒక బండిని కేటాయించడం లో రేషన్ కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారు. నెల్లూరు జిల్లా లో ఇంటింటికి రేషన్ బియ్యం సరఫరా పథకం అట్టకెక్కి పోయింది. కొన్ని చోట్ల బియ్యం సరఫరా వాహనాలు రిపేర్లతో మూలపడి, మరి కొన్ని చోట్ల వాహనాలు నడిపించే యజమానులకు డబ్బులు రాకపోవడం తో వాహనాలు నిలిచిపోతున్నాయి. బియ్యం సరఫరా వాహనాలు ఇచ్చేటప్పుడు మూడు, నాలుగు రేషన్ షాప్ లకు ఒక వాహనం వంతున కేటాయించారు. ఒక వాహనం చాలా షాపు లకు ఇవ్వాల్సివస్తుండడం తో ఇంటింటికే రేషన్ బియ్యం సరఫరా కాస్త సెంటర్, సెంటర్ కు రేషన్ బియ్యం సరఫరా గా మారిపోయింది. దీనికి తోడు కొన్ని వాహనాలు మూలన పడటం, సరఫరా కు కొన్ని వాహనాలు రాకపోవడం తో పలు చోట్ల రేషన్ షాపు లే దిక్కు అవుతున్నాయి. ఇలాంటి వాటిల్లో కొన్ని విశేషాలు. జిల్లా లోని బుచ్చిరెడ్డి పాలెం మండలం లో 37రేషన్ షాపు లు ఉన్నాయి. వీటికి 14రేషన్ వాహనాలు ఇచ్చారు. అంటే ఒక వాహనం రెండు, మూడు షాపు ల పరిధిలో బియ్యం ఇవ్వాల్సిఉంది. గత కొన్ని నెలలు గా వీటిలో 5వాహనాలు వివిధ కారణాలతో నిలిచిపోయాయి. దీంతో 9వాహనాలు 37రేషన్ షాపు లకు బియ్యం సరఫరా చేయలేక పోవడం తో కొన్ని రేషన్ షాపు ల లోనే సరుకులు పంపిణి చేస్తున్నారు. మర్రిపాడు మండలం లో 38రేషన్ షాపు లు ఉంటే వాటికీ 8రేషన్ వాహనాలు ఇచ్చారు. దీంతో ఒక్కొక్క వాహనం నాలుగు, ఐదు రేషన్ షాపు ల పరిధిలో బియ్యం ఇవ్వాల్సివుంది. కానీ వీటిలో 3వాహనాలు నిలిచిపోయాయి. చివరికి 5వాహనాలు మిగిలినవి. దీంతో చేసేది లేక రేషన్ షాపు ల నుంచి బియ్యం ఇస్తున్నారు. ప్రజలు మండుటెండల్లో రేషన్ షాపు ల వద్ద బారులు తీరి నిలుచుకొని బియ్యం తెచ్చుకొంటున్నారు. దుత్తలూరు మండలం లో 37రేషన్ షాపు లు ఉంటే 6వాహనాలు మాత్రమే ఇచ్చారు. అంటే ఒక్కొక్క వాహనం 6షాపు లకు పైగా బియ్యం

మిగతా 2లో









# మాటల్లో కాదు చేతుల్లో చూపిస్తా- వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** నేను మాటలు చెప్పి మాయ చేసే వ్యక్తిని కానని అభివృద్ధిని చేతల్లో చూపిస్తానని నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోమవారం తన సతీమణి కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల తో కలిసి మండలంలోని నాగమమ్మాపురం, కొట్టాలు గ్రామాల్లో పర్యటించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పొలం రెడ్డి దినేష్ రెడ్డి, జొన్నవాడ దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేను ప్రజలకు సేవ చేయాలని సదుద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. అభివృద్ధి అంటే ఏమిటో నెల్లూరు పార్లమెంట్ పరిధిలో చేసి చూపుతానని హామీ ఇచ్చారు. కొవ్వు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తాము పదవుల కోసం పదవులను అడ్డుపెట్టుకొని సంపాదించుకోవడం కోసం రాజకీయాల్లోకి రాలేదని తెలిపారు. భగవంతుడు తమకు సంపాదన ఇచ్చారని ఆ డబ్బు ప్రజల సేవకు వినియోగించేందుకు కోసం రాజకీయాల్లోకి వచ్చామన్నారు. రాష్ట్రం లోని ప్రజలకు సంక్షేమము, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని గ్రహించి ఆ పార్టీలో చేరామని తెలిపారు. దీంతో ఓటమి భయంతో కొందరు తాము పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని తను తన భర్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలోనే ఉంటామని స్పష్టం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు. నామం పురం కొట్టాలు గ్రామాల్లోని డ్రైనేజీ సమస్యలు తీర్చడంతోపాటు, స్మశాన వాటికకు ప్రహరీ గోడ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పంట కాలువలకు పూడిక తీసి మరమ్మత్తులు చేస్తామని అన్నదాతలకు తెలిపారు. ఈ రోడ్డు షోలో ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, జోగుంట పురుషోత్తం, జోగుంట కళ్యాణ్, ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణ, కత్తి మహేష్ ,13వ వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీకాంతమ్మ, వింజం రామానాయుడు, రమేష్, రాఘవరెడ్డి, ధనలక్ష్మి, మహేంద్ర, గోపి, కావలి వెంకటేశ్వర్లు, గుత్తా శ్రీనివాసులు, ఎంపీపీ శ్రీనివాసులు, భువనేశ్వరం మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఎల్లప్పుడు మా దంపతులు అందగా ఉంటారని ఏ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తేవాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# విస్తృతంగా మండలంలో టీడిపి నాయకుల ఎన్నికల ప్రచారం.



**అల్లూరు మెజర్ న్యూస్:-** అల్లూరు మండల తెలుగుదేశం జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో అల్లూరు చెర్లోసంగం, గాంధీ కాలనీ, వడ్డి పాలెం, నందు జోరుగా సాగిన ఎన్నికల ప్రచారం.నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు శ్రీ బీద గిరిధర్, నెల్లూరు పార్లమెంట్ కోశాధికారి,పలగాటి శ్రీనివాసులు రెడ్డి , వాకాటి బినీత్ రెడ్డి, ఏ.చందన్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ని, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని మీ ఓటును సైకిల్ గుర్తు పై వేసి గెలిపించాలని కోరారు.తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే వృధాప్య, వితంతు పెన్షన్,3000/-లి లిదివ్యా%శీ%గులు పెన్షన్ 6000/- ఇవ్వనున్నామని,ఈ రాష్ట్రం బాగు పడాలంటే, అభివృద్ధి, సంక్షేమం జరగాలన్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్య మంత్రి ని చేసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆడియో వెనకాల డీబీ టీమ్ కుట్ర

**... కోట్లు తీసుకొని ఉన్నది లేనట్లు.. లేనిది ఉన్నట్లు కల్పిస్తున్నారు**

**.. నల్లపురెడ్డి సోదరులవి నీచ రాజకీయాలు**

**... మేము మీ ఆడియోలు బయట పెడితే బయట తిరగలేరు**

**.. విశాఖపట్నంలో తరిమేస్తే విజయ సాయి రెడ్డి నెల్లూరు వచ్చారు**

**.. కోవూరు ప్రశాంతంగా ఉండాలంటే ప్రశాంతమ్మ గెలవాలి**

**డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజం**



**నెల్లూరు ( మేజర్ న్యూస్)**కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నల్లపురెడ్డి రాజేంద్ర రెడ్డి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ నేత నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలోని రూప్ కుమార్ యాదవ్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లపురెడ్డి రాజేంద్ర కుమార్ రెడ్డి.. ప్రశాంతి రెడ్డితో మాట్లాడినట్టు రిలీజ్ చేసిన ఆడియో వెనక డిబి టీమ్ (డిజిటల్ బాక్స్) ప్రమే ఉందని ధ్వజమెత్తారు. కోట్ల రూపాయలు ప్యాకేజీ తీసుకొని ఉన్నది లేనట్లుగా.. లేనిది ఉన్నట్లుగా చూపించడమే ఈ టీమ్ పని అని విమర్శించారు.ఢిల్లీలో ఉన్న ఈ డీబీ టీమ్ ప్రస్తుతం విజయసాయిరెడ్డి దగ్గర చేరిందన్నారు.
రాజేంద్ర రెడ్డి.. రెండు నెలల కిందట తన అన్నకు సీటు ఇవ్వవద్ద%శీ%టూ ఎమ్మెల్యే ప్రసన్న పై కూడా ఆడియో విడుదల చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాజేంద్ర అనేక సందర్భాల్లో చేసిన ఆడియోలు విధులు చేస్తే ఆ కుటుంబం బయటకు కూడా తిరగలేదు. తమకు నైతిక విలువలు ఉన్నాయి.. కాబట్టే తాము అలాంటి ఆడియోలను బయటికి వదలడం లేదన్నారు
ఒక మహిళను ఎదుర్కోలేక నీచమైన సంస్కృతికి నల్లపురెడ్డి సోదరులు తెర లేపారన్నారు. వైసీపీ నుంచి కోవర్టులను పంపించామని వారు ఏదో గొప్పగా చెప్పారని, కోవర్టులను పంపించడంలో తాము వైసిపి వాళ్ళ కన్నా పీహెచ్ డీలు చేసామన్నారు. విలువలు, సంస్కారం లేకుండా గొప్ప చరిత్ర కలిగిన నల్లపురెడ్డి కుటుంబంలో వారు ఇలా మాట్లాడటం బాధగా ఉందన్నారు.మీ కోవూరు నియోజకవర్గం నుంచి కూడా వైసీపీ నాయకులు మాతో టచ్ లో ఉన్నారనికోవూరు నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలంటే ప్రశాంతమ్మ గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. విశాఖ నుంచి విజయసాయి రెడ్డిని తరిమెస్తే నెల్లూరు వచ్చారన్నారు. నెల్లూరు ప్రజలు చైతన్యం కలిగిన వారని తీర్పు ఎలా ఇవ్వాలో ప్రజలకు తెలుసన్నారు.

## వైకాపా పాలనపై ప్రజలు విరక్తి - మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు

**వరికుంటపాడు మేజర్ న్యూస్** వైకాపా ఐదేళ్ల పాలనపై ప్రజలకు విరక్తి కలిగిందని టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు తెలిపారు ఈ సందర్భంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా వరికుంటపాడు మండలంలోని దక్కునూరు గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పర్యటించారు ప్రతి గడపగడపకు వెళ్లి బాబు సూపర్ సిక్స్ పత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని కోరారు వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలు అరాచకాలపై విస్తృత ప్రచారం చేయాలని కోరారు మే 13వ తేదీన జరుగుతున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతోగెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రావెళ్ల నాగేంద్ర, వైస్ ఎంపీపీ టు దేవన బోయిన మధు, టీ కొండ రెడ్డి పల్లి సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, యూనిట్ ఇన్చార్జి నాదెండ్ల రాజా, సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు,మాజీ సొసైటీ అధ్యక్షులు పావులూరి రవీంద్రబాబు, ఆరోను, తాతపూడి లాభాను, కామేపల్లి వెంకటరత్నం, ఆంధ్ర బాల గురువారెడ్డి, గొడుగులూరి మాలకొండ రాయుడు, వేమూరి మధు, షేక్ మాలకొండ రాయుడు, పావులూరి నాగేశ్వరరావు, బయన్న, గురుస్వామి ఆరికొండ వెంకటరత్నం దక్కునూరు నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటింటికే రేషన్ ఎక్కడ జగనన్న .....

సరఫరా చేయాల్సివుంది. వీటిలో 2వాహనాలు మూల పడ్డాయి. ఇక్కడ కూడా రేషన్ షాపు ల మీద ప్రజలు ఆధారపడుతున్నారు. చాలా చోట్ల వాహనాలు ఉన్నా షాపు లు ఎక్కువగా ఉండడం తో ఇబ్బందులు వస్తున్నాయి. ముత్తుకూరు మండలం లో 43షాపు లు ఉంటే 11వాహనాలు మాత్రమే ఉన్నాయి. పొదలకూరు మండలం లో 59రేషన్ షాపు లు ఉంటే 12వాహనాలు ఇచ్చారు. వీటిలో 1వాహనం ఆగిపోయింది. కావలి మున్సిపాలిటీతో సహా రూరల్ మండలం తో కలిపి 118షాపు ఉంటే 39వాహనాలు ఉన్నాయి. వీటిలో కొన్ని వాహనాలు రిపేర్ ల పేరుతో నిలిచిపోతూ పని చేస్తున్నాయి. సీతారామాపురం మండలం లో 24షాపు లు ఉంటే 5వాహనాలు ఇచ్చారు. ఆత్మకూరు మున్సిపాలిటీతో సహా ఆత్మకూరు మండలం లో 37రేషన్ షాపు లు ఉంటే 13వాహనాలు ఇచ్చారు. అనంతసాగరం మండలం లో 37షాపు లు ఉంటే 8వాహనాలు ఇచ్చారు. క్షేత్ర స్థాయి లో పరిస్థితి ఇలా ఉంటే వైస్సార్సీపీ నేతలు, ప్రజాప్రతినిధులు తమ ఇంటి వద్దకే బియ్యం పంపిస్తున్నామని జబ్బలు చరుచు కుంటుండడం విశేషం. వాహనాలు సరఫరా సరి లేకపోవడం తో స్థానిక అధికారులు సైతం రేషన్ కార్డు దారులకు సమాధానం చెప్పలేక అధికారులకు క్షేత్ర స్థాయి పరిస్థితులు చెప్పలేక రేషన్ బియ్యం ను డీలర్ల చేతనే పంపిణీ చేయిస్తున్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని షాపులు, వాహనాలు పరిస్థితి విచారించి వందల కోట్లు ఖర్చు పెట్టి ప్రవేశ పెట్టిన ఇంటింటికే రేషన్ బియ్యం వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## సర్వేపల్లి లో టిడిపి విజయం ఖాయం

## మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.



**ముత్తుకూరు ఏప్రిల్ 8 (మేజర్ న్యూస్)** సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్ర వల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని చుట్టుగుంట , అచ్చన్న తోపు, బండ్ల పాళెం ,అదేవిధంగా దువ్వూరు వారి పాళెం పంచాయతీ పరిధిలో పచ్చి కాయలు మిట్ట గ్రామాల్లో ఎన్నికలు ప్రచారం సాగింది. స్థానిక బీసీ నాయకులు పల్లికొండ శీనయ్య కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు. టిడిపి ,భాజపా, జనసేన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సహజ వనరులు దోపిడీ ఎక్కువగా ఉందని ఈ నియోజకవర్గాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. నాన్ ఫిషర్మెన్ ప్యాకేజీ అసంపూర్తిగా పంపిణీ చేశారని మాజీ మంత్రి ఆరోపించారు. కృష్ణపట్నం పోర్ట్ లో కూలీల శ్రమను దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ముసునూరు రామ్మోహన్ రెడ్డి, సన్నారెడ్డి విజిల్ రెడ్డి , బిజెపి అధ్యక్షుడు సంపత్ రెడ్డి, జనసేన అధ్యక్షుడు గణపతి, జనరల్ సెక్రెటరీ మల్లికార్జున్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు మునిరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, తెలుగు యువత కమిటీ కార్య నిర్వహక కార్యదర్శిదండు శ్రీనివాసులు , తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ అరెద్దుల శ్రీనివాస్ యాదవ్,భాజపా మండల ప్రధాన కార్యదర్శిఈపూరు శివ , బీసీ సెల్ నాయకులు పేట మహేష్, తెలుగు యువత నాయకులు సన్నారెడ్డి సాయిరెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం యువత టీడీపీ లో చేరిక.

**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీకి చెందిన ముస్లిం యువత ఆదివారం టిడిపిలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో టీడీపీ బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన మండల ఎన్నికల పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి సమక్షంలో జరిగిన కార్యక్రమంలో షేక్ అలీమ్, షేక్ ఖాజా రసూల్, షేక్ నౌషాద్, షేక్ నవీద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి - జనసేన- బిజెపి ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు

## ముస్లింలకు రంజాన్‌శుభాకాంక్షలు తెలిపిన "ఆనం"

**-1400మందికి ఇఫ్తార్‌విందు**

**-ప్రత్యేకనమాజులో "ఆనం", "కొమ్మి"**



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలోని ముస్లింసోదరసోదరీమణులందరికీ మాజీ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆనం ఆధ్వర్యంలో పవిత్రరంజాన్ ఉపవాసాలున్న 1400మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక పెద్ద మశీదులో పూజారి జహీర్ , కార్యదర్శి మొహ్మద్‌సాధిక్ హుస్సేన్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజు కార్యక్రమంలో ఆనం రామనారాయణరెడ్డి, మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, నెల్లూరు మాజీ కార్పోరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు, ఆనం అనుచరులు పాల్గొన్నారు. అనంతరం వారు ఉపవాసంలో ఉన్న వారికి ఇఫ్తార్ విందును అందజేశారు. తదుపరి ఆనం రామనారాయణరెడ్డి తదితరులంతా స్థానిక బిఎస్‌ఆర్‌సెంటర్‌లోని జామియామశీదులో ప్రత్యేక నమాజులో పూజారి ఖ్రముతసాన్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు ఇఫ్తార్ విందును అందజేశారు. ఈసందర్భంగా రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రపర్వదినం రంజాన్ అని, నెలరోజులు వారంతా రంజాన్ ఉపవాసాలుంటారని పేర్కొంటూ వారందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సహోదరులుగా రంజాన్‌పర్వదిన వేడుకలను జరుపుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం, ఆనం అనుచర నాయకులు దావా పెంచలరావు,తుమ్మల చంద్రారెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, తాతిరెడ్డి వీరారెడ్డి, సుంకర పెంచలచౌదరి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గుండాల హనుమాన్‌రెడ్డి, సూరా భాస్కరరెడ్డి, చల్లా రవికుమార్‌రెడ్డి, గంధళ్ళ వేణు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, చల్లా మోహన్‌రెడ్డి, నలిశెట్టి రవికుమార్, కొత్తపల్లి రమేష్, తోడేటి వెంకటయ్య, గోరీ షబ్బీర్, మాదాల మస్తాన్‌నాయుడు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, బొగ్గవరపు శ్రీకాంత్‌నారాయణ, పాలేటి శేషారెడ్డి, తోట సుబ్బారావు, ఖాజామస్తాన్, సాబ్జాన్, రబ్బాని, తోడేటి పెంచలయ్య, ఖాదర్‌బాషా, ముస్లిం ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ ఆశీస్సులు అందరిపై ఉండాలి

**- వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



**నెల్లూరు (మేజర్ న్యూస్)**జీసస్ ఆశీస్సులు ఏడు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి పై, అదేవిధంగా ఎంపీగా పోటీ చేస్తున్న తన ఉండాలని నెల్లూరు పార్లమెంటు ఎన్డీఏ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు అన్నారు. నగరంలోని కస్తూరి దేవి గార్డెన్స్ లో నిర్వహించిన నెల్లూరు జిల్లా క్రైస్తవ సంఘ కాపరుల ఆత్మీయ సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐక్య సింహపురి క్రిస్మస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి పాస్టర్ల సమావేశానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మీ అందరి ఆశీస్సులు, దేవుడు చల్లని దీవెనలతో జిల్లాకు మంచి రోజులు రాబోతున్నాయి అన్నారు. జిల్లాను, నెల్లూరు సిటీని, రూరల్ ప్రాంతాలను డెవెలప్ చేసుకోవాలి అంటే తప్పకుండా మమ్మల్ని మీరు ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి నాయకులకు ఆశీర్వాదాలు అందించారు.

# ప్రజాక్షేత్రంలోకి సింగిల్ గానే వస్తాం

**ఎంతమంది వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధం : ఎమ్మెల్యే మేకపాటి**

**: టూరిస్టు నాయకులను నమ్మే స్థితిలో ప్రజలులేరు**

**: జీడీపీలో ఏపీ నెం.1 కానుంది**

**: 6వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేకపాటి**



రాష్ట్రంలో జగనన్న అందించిన సుపరిపాలనతో ప్రజాక్షేత్రంలో మేము సింగిల్ గానే వచ్చి ప్రజలందరితో కలుస్తామని, మాకు ఎదురుగా ఎంత మంది వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగానే ఉన్నామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.సోమవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి రానున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలంటూ అభ్యర్థించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నుంచి ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించేందుకు ఐదు మంది ప్రజాప్రతినిధులు వచ్చారని, వారిలో ముగ్గురు తాజా శాసనసభ్యులు కాగా మరో ఇద్దరు మాజీ శాసనసభ్యులు ఉన్నారన్నారు.గత సంవత్సర కాలం నుండి తాను బలమైన ప్రత్యర్థిని కోరుకుంటూ వస్తున్నామని, ఇంతమంది తనకు ప్రత్యర్థులుగా వచ్చి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుంటే మాకు జగనన్న ఇచ్చిన బలం అర్థమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో జీడీపీలో మన రాష్ట్రం అగ్రికల్చర్ గ్రోత్ లో రెండవస్థానం, జీడీపీలో 4వ స్థానంలో నిలిచిందని అన్నారు. ప్రతిపక్ష ప్రభుత్వ హయాంలో 14 స్థానంలో ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వంలోని నీతి అయోగ్ ఈ స్థానాలను లెక్క చేస్తుందని, మన దేశంలోనే పేదరికం అత్యధికంగా తగ్గుముఖం పట్టిన రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ నిలిచిందని, ఇదంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఐదు మంది ప్రజాప్రతినిధులు తనకు పోటిగా ప్రచారంలో నిలుస్తున్నారని, మరింత మంది వారికి రాబోయే రోజుల్లో అవసరమవుతారని, జగనన్న ప్రభుత్వ సంక్షేమంతో ఎంత మంది వచ్చినా ప్రజాక్షేత్రంలో గెలవడం ఖాయమని పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం పూర్తిగా ఎంజీఆర్ ఫౌండేషన్ ద్వారా నిర్మించడం జరిగిందని, దాని చుట్టూఉన్న రోడ్డు మాత్రమే నుడా నిధులతో నిర్మాణం చేపట్టడం జరిగిందని వివరించారు.ఎంత మంది వచ్చినా రాష్ట్రంలో ప్రజలందరికి సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంట నడిచేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారని, 175కు 175 స్థానాల్లో విజయం సాధిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే ఆంధ్రప్రదేశ్‌కు అత్యంత ప్రయోజనం

**-వైసిపి,టిడిపికి ఓట్లేస్తే బిజెపికే ప్రయోజనం**

**-బిజెపి ప్రభుత్వం మళ్ళీ వస్తే రాజ్యాంగం మటుమాయం**



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** కాంగ్రెస్‌కు అందరూ ఓట్లేసి ఈ ఎన్నికల్లో గెలిపిస్తేనే ఆంధ్రప్రదేశ్‌కు అత్యంత ప్రయోజనకరమని, వైసిపి,టిడిపికి ఓట్లేస్తే బిజెపికి వేసినట్లేనని, ఈరెండు పార్టీలు బిజెపి ముసుగులో ఉన్నాయని, కేంద్రంలో మళ్ళీ బిజెపి ప్రభుత్వం వస్తే రాజ్యాంగాన్నే మటుమాయం చేస్తారని అఖిలభారతకాంగ్రెస్ నాయకులు, నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కొప్పోలు రాజు పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపిసిసి ప్రధానకార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో కొప్పోలు రాజు ప్రసంగించారు. కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ఎన్నో రైతు, ముస్లిం,ప్రజా వ్యతిరేక చట్టాలు చేయగా అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు మద్ధతిచ్చాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేస్తే తొలిసంతకం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా కోసం చేయనున్నారని, దాంతో అనేకానేక పరిశ్రమలు వస్తాయని, అనేక రకాల నిధులు వస్తాయని, నిరుద్యోగులకు అత్యధికంగా ఉద్యోగావకాశాలు లబిస్తాయని ఆయన పేర్కొన్నారు. తాను నెల్లూరు జిల్లాలో కలెక్టరుగా 3సంవత్సరాలు పనిచేసిన సమయంలో ఎవరూ ఊహించనిరీతిలో అక్షరాస్యత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని, అనంతరం ఆస్ఫూర్తితో సారావ్యతిరేక ఉద్యమం నిర్వహించగా తాను మద్దతిచ్చానని, అనంతరం పొదుపులక్ష్మి కార్యక్రమాన్ని ఉద్యమంగా ప్రారంభించి స్వయంసహాయకసంఘాలుగా సహకారరంగంలోకి తెచ్చానని, అక్షరాస్య, సారానిషేధం,పొదుపులక్ష్మి కార్యక్రమాలతో మహిళలకు ఆర్థిక వెసులుబాటు లభించిందన్నారు. పేదవర్గాలకు భూపంపిణీ, కోనేరురంగారావు కమిషన్ ద్వారా అనేక పేదలకు సహాయక కార్యక్రమాలు నిర్వహించామని, తాను నాడు అమలుచేసిన కార్యక్రమాలు ఖండాంతర ఖ్యాతిని పొందాయని రాజు వెల్లడించారు. ఎంపి అభ్యర్థి రాజుకు, అసెంబ్లీ అభ్యర్థిగా తనకు ప్రజలంతా ఓట్లేసి విజయం చేకూర్చాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు వన్నం నాగరాజు, పలువురు జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట,సంగం, మర్రిపాడు, చేజర్ల మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, పలువురు కాంగ్రెస్, యువజనకాంగ్రెస్ నాయకులు, మహిళానాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ఓటమి భయంతోనే అసత్య ప్రచారాలు..!



**వింజమూరు మేజర్ న్యూస్**ఓటమి భయంతోనే వైసిపి నాయకులు సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రసారాలు చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టాలని ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు.వింజమూరు మండలం లోని చాకలి కొండ జనార్ధన పురం పంచాయతీలలో పల్లె పల్లెకు కాకర్ల ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా పల్లె ప్రజలు బ్యాండ్ మేళం బాణా సంచాలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ సురేష్ అన్న నీ వెంటే మేము అంటూ ఇంటింటి ప్రచారంలో ఆయన వెంట నడిచారు. ప్రతి ఇంటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగు దేశాన్ని గెలిపించాలని కాకర్ల సురేష్ అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ పురిటిగడ్డ పై మమకారంతో జీవితాల్లో వెలుగులు నింపేందుకు వచ్చానని ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి కొన్ని జీవితాలు మారుస్తానని ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి మాత్రమే పల్లెల్లో కనిపిస్తుందని వైసీపీ వల్ల ఒరిగింది ఏమి లేదన్నారు. గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రం అధోగతి పాలై 20 సంవత్సరాలు వెనక్కి పోయిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను తుంగలో తొక్కారన్నారు. గత 40 సంవత్సరాలుగా పాలిస్తున్న మేకపాటి కుటుంబం వల్ల ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉంది తప్ప ముందుకు పోలేదన్నారు. గత 40 సంవత్సరాల క్రితం ఉన్న సమస్యలు నేటికీ అలాగే ఉన్నాయి ఏ మాత్రం పొరపాటు జరిగిన రాష్ట్రం అంధకారం అవుతుందని పిల్లల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతాయి అని ఒకే ఒక్క అవకాశం ఇవ్వండి మార్పు తీసుకొస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దంతులూరు వెంకటేశ్వరరావు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి గణపం సుదర్శన్ రెడ్డి ఆరికొండ శ్రీనివాసులు బయ్యపు రెడ్డి కేశవులురెడ్డి జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ స్థానిక మాజీ సర్పంచ్ రమణారెడ్డి సర్పంచ్ సుబ్బలక్ష్మి వెంకటేశ్వర్లు మబ్బు బుచ్చయ్య దిండు మహేష్ దిండు వీరనారాయణ ఎస్ చెంచయ్య కేశవులు కే మాలకొండయ్య పి మాల్యాద్రి కే మాల్యాద్రి ఏలూరు గురవయ్య కాకర్ల హుస్సేన్ నాయుడు బత్తిన వెంకటేశ్వరరావు కాకర్ల మాల్యాద్రి షేక్ రసూల్ జి వెంకటేశ్వర్లు ఎస్టి ఖజా సయ్యద్ చుంచు మల్లికార్జున అడుసు మళ్ళీ తిరుపాలు వెంకటేశ్వర్లు చెరుకూరు వెంకటేశ్వర్లు పత్తిపాటి కృష్ణయ్య చెరుకూరి నాగేంద్రబాబు జి మాల్యాద్రి మాలకొండయ్య గున్న వెంకటయ్య నాయకులు తలప నేనీ వెంగయ్య బి గోపాలు పుల్లయ్య చెంచయ్య బసయ్య మండల నాయకులు ఆయా గ్రామాల నాయకులు జనసేన బిజెపి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


ఉగాది శుభాకాంక్షలు
మదపల్లి గ్రామ మరియు
చేజర్ల మండల ప్రజలకు,
వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు,
తెలుగు ప్రజలకు...
శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది
శుభాకాంక్షలు
పూనూరు బాలగంగాధర్ రెడ్డి - భారతి
జేసీఎస్ కన్వీనర్ - చేజర్ల మండలం, ఎంపీటీసీ సభ్యురాలు,
మదపల్లి, చేజర్ల మండలం.


ఉగాది శుభాకాంక్షలు
నెల్లూరుపాళెం ప్రజలకు,
ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు...
ప్రొ॥ బ్రహ్మయ్య
బ్రహ్మయ్య ఆన్ లైన్ సర్వీసెస్
నెల్లూరు పాళెం, ఆత్మకూరు.


ఉగాది శుభాకాంక్షలు
ఆత్మకూరు పట్టణ ప్రజలకు,
ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
ప్రొ॥ ప్రసాద్
ప్రసాద్ ఆన్ లైన్ సర్వీసెస్ & సిఎస్‌సి సెంటర్
ఆత్మకూరు.


ఉగాది శుభాకాంక్షలు
నెల్లూరుపాళెం ప్రజలకు,
ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
ప్రొ॥ కె.సురేష్
శ్రీదుర్గ ఇన్సూరెన్స్ సర్వీసెస్ & సిఎస్‌సి సెంటర్
ఎస్.సి.కాలని, నెల్లూరుపాళెం, ఆత్మకూరు.


ఉగాది శుభాకాంక్షలు
నెల్లూరుపాళెం ప్రజలకు,
ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది
HAPPY Ugadi
శుభాకాంక్షలు
ప్రొ॥ హరి
హరి ఆన్ లైన్ సర్వీసెస్ & సిఎస్‌సి సెంటర్
నెల్లూరుపాళెం, ఆత్మకూరు.


ఉగాది శుభాకాంక్షలు
ఆత్మకూరు పట్టణ ప్రజలకు,
ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
కె.జి.ఎన్. ఇంటర్నెట్ పాయింట్
ఆత్మకూరు.


ఉగాది శుభాకాంక్షలు
ఆత్మకూరు పట్టణ ప్రజలకు,
ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
ప్రొ॥ వి.వెంకటేశ్వర్లు
శ్రీ ఆంజనేయ ఆన్ లైన్ సర్వీసెస్
ఫైర్ ఆఫీసు ఎదురుగా, పేరారెడ్డిపల్లి ఆత్మకూరు.



ఉగాది శుభాకాంక్షలు
ఎల్.ఆర్.పల్లి గ్రామ ప్రజలకు,
మా కస్టమర్లకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
ప్రొ॥ వై.పెంచలరెడ్డి
శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ డ్రైవింగ్ స్కూల్
మరియు ఆన్ లైన్ సర్వీసెస్
ఎల్.ఐ.సి.ఆఫీసు దగ్గర, ఎల్.ఆర్.పల్లి, ఆత్మకూరు.


ఉగాది శుభాకాంక్షలు
ఆత్మకూరు పట్టణ ప్రజలకు,
మా కస్టమర్లకు,
అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
రిణి డ్రైవింగ్ స్కూల్
ఆత్మకూరు.


ఉగాది శుభాకాంక్షలు
పి.కె.పాడు గ్రామ ప్రజలకు,
టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది
Ugadi
శుభాకాంక్షలు
కత్తి లావణ్య
సర్పంచ్ - పి.కె.పాడు గ్రామం.
కత్తి పెంచలయ్య
టిడిపి నాయకులు, పి.కె.పాడు,
అనంతసాగరం మండలం.


ఉగాది శుభాకాంక్షలు
బుచ్చిరెడ్డిపాళెం ప్రజలకు, నాయకులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది
Ugadi
శుభాకాంక్షలు
పుట్టా లక్ష్మీసుబ్రహ్మణ్యం నాయుడు
మాజీ చైర్మన్ - శ్రీ మల్లికార్జున స్వామి
కామాక్షితాయి దేవస్థానం
పుట్టా లక్ష్మీ కాంతమ్మ
13వ వార్డు కౌన్సిలర్,
బుచ్చిరెడ్డిపాళెం మునిసిపాలిటీ.


నెల్లూరు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ
నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు
ప్రజాప్రతినిధులకు మరియు జలదంకి మండల ప్రజానీకానికి
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
కాకాని. ప్రశాంతి
సర్పంచ్ గట్టుపల్లి గ్రామం
జలదంకి మండలం నెల్లూరు జిల్లా

















## సేవ చేసిన వాళ్లని ప్రజలు ఎప్పటికి మరచిపోరు

**- నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డిలను గెలిపించండి**

**- నెల్లూరు నగరాన్ని నెం.1 స్మార్ట్ సిటీగా మారుస్తాం**

**. నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**సేవ చేసిన వాళ్లని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ఈ ఇంటికి వెళ్ళిన నన్ను చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని మాజీ మంత్రి నెల్లూరు నగర టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పి నారాయణ అన్నారు. నువ్వు చేసిన అభివృద్ధిని నాకే గుర్తు చేస్తున్నారని, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పై ప్రజల్లో అవగాహన పెరిగింది అన్నారు. సోమవారం ఆయన నెల్లూరు నగరం 11వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, ఆంజనేయస్వామి వారి విగ్రహం తదితర ప్రాంతాల్లో ప్రచార రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా నారాయణకి డివిజన్ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అడుగుడునా పూల వర్షం కురిపిస్తూ...అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రచార రథంపై డివిజన్‌లో పర్యటిస్తూ...ప్రజలకు అభివాదం చేస్తూ... రానున్న ఎన్నికల్లో మీరందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి... నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. 2014లో ఈ డివిజన్‌కి వచ్చినప్పుడు ఎన్టీఆర్ నగర్ పార్కు అధ్వానంగా ఉండిందని చెప్పారు. నేను మంత్రిగా ఉన్న సమయంలో ఆ పార్కుని అధికారులతో మాట్లాడి అద్భుతంగా తీర్చిదిద్దానని గుర్తు చేశారు. ఒక్క పార్క్ కి టెండర్లు పూర్తయిన వెంటనే అధికారులకి 60 రోజులు టైం ఇచ్చి పూర్తి చేయాలని చెప్పానన్నారు. దీంతో నెల్లూరు నగరంలో ఎన్నో పార్కులని అద్భుతంగా తీర్చిదిద్దానని చెప్పారు. నేను చంద్రబాబుతో మాట్లాడి నిధులు తెప్పించుకొని అధికారులతో మాట్లాడడం నా బాధ్యత అయితే ఆయా డివిజన్ల కార్పొరేటర్లు దగ్గరుండి పార్కులన్నింటిని పూర్తి చేయించుకున్నారన్నారు. ఈ రోజు ఆ పార్కు చుట్టూ ఉన్న అన్నీ వీధుల్లో తిరిగానని వాళ్ల ఆనందానికి హద్దులేవన్నారు . దోమలు పోవాలంటే ఏం చేయాలో ప్రజలే నాకు చెబుతుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలందరూ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లి దోమలు నిర్మూలనకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక్కటే పరిష్కారమని అవగాహన కల్పించారన్నారు. నెల్లూరు నగరాన్ని దోమలు లేని నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రూ. 550 కోట్లతో ఆ ప్రాజెక్టును తీసుకువచ్చానని తెలిపారు. ఆ సొమ్మంతా ప్రజలదేనన్నారు. రానున్న ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పోటీ చేస్తున్నామని, ప్రజలందరూ సైకిల్ కి గుర్తుకి ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కేంద్రం నుంచి వేమిరెడ్డి, రాష్ట్రం నుంచి నేను పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి నగరాన్ని నెం. 1 స్మార్ట్ సిటీ చేసి చూపిస్తామని నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు , మహిళలు పాల్గొన్నారు.

## సాగరం టిడిపి " నావకు " నాయకుడేవరో..?

**బరిలో ముగ్గురు వ్యక్తులు**

**పగ్గాలు ఆ మహిళకేనా**

**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** నావకు కానీ,పార్టీకి కానీ దిశ నిర్దేశం చేసి నడిపించే వారు లేకుంటే ఏది కూడా గమ్యాన్ని చేరలేని పరిస్థితి.ఇలాంటి దుస్థితినే అనంతసాగరం మండలం టిడిపి పార్టీ ఎదుర్కొంటుంది. మొన్నటి వరకు మండల టిడిపి అధ్యక్షునిగా ఉన్న రవీంద్రారెడ్డి అనూహ్యంగా వైసిపి తీర్థం పుచ్చుకోవడం తెలిసిందే.మండల పార్టీ కేడర్ తొలుత ఒకింత షాక్ కు గురైన కొన్ని గంటల్లోనే సరేలే ఆయన అంత ఈజీగా జంప్ చేసినట్టుగా మనము పోలేముగా అని మిన్న కుండిపోయారు. అయితే ఆ భర్తీని ఎవరితో పూడ్చాలి అన్న విషయంలో ప్రస్తుతం తజ్జనభర్జనలు సాగుతున్నాయి. ఇప్పటికే మండల నాయకులు ఎవరిని ఏర్పాటు చేసుకుందాం అనే విషయంలో ఆనం వద్దకు వెళ్లి వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఆనం మదిలో మెట్టుకూరు పై ప్రత్యేక అభిమానం ఉన్నా క్షేత్రస్థాయిలో నాయకుల్లో ఆయనపై తీవ్ర అసంతృప్తి రగులుతోంది. ఈయన జోక్యం పెత్తనంతో రవీంద్రారెడ్డి పార్టీని వీడాల్సిన దుస్థితి ఏర్పడింది అని చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో రవీంద్రారెడ్డి తో అప్పటినుంచి పార్టీ కోసం కలిసి పనిచేసిన సీనియర్ నాయకులు మేమంతా మీ వెంటే అని ఆనంకు నమ్మకం కలిగించేందుకు ఆపసోపాలు పడుతున్నారు. తాము నమ్ముకున్న పార్టీకే కానీ వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వమని ఇప్పటికే తెగేసి చెప్పి ఉన్నారు. ఈ నేపథ్యంలో పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు ప్రస్తుతం తమ మండల నాయకుడు ఎవరన్నది అనే విషయంపై క్లారిటీ కోసం ఎదురుచూస్తున్నారు. ఆదివారం సాగరంలో జరిగిన ప్రజాగలం సమావేశంలోనూ పేరును ఖరారు చేస్తారులే అనుకున్న అలా జరగలేదు. ఇలా మండల పార్టీ అధ్యక్షుని ఎంపిక ఓ పట్టాన తెగేట్టు కనిపించడం లేదు. అయితే ఈ విషయంపై ముగ్గురు వ్యక్తులు బరిలో ఉన్నట్లు తెలుస్తోంది. కృష్ణారెడ్డి తో పాటు, గత మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి బంధువైన భాస్కర్ రెడ్డి పేరు, మాజీ మండల అధ్యక్షుని సతీమణి మునగపాటి సునీత పేరు బలంగా వినవస్తోంది.ఈ ముగ్గురిలోనూ ఎవరికి ఆ బాధ్యతను అప్పగిస్తారు అన్న విషయంపై మరో రెండు రోజుల్లో ఓ స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం మేరకు సునీత పేరునే ఐక్యంగా ఖరారు చేసినట్టు తెలుస్తోంది. అయితే మండల అధ్యక్ష పదవిని ఆ మహిళకు అప్పగిస్తే ఎంతవరకు పార్టీకి మేలు చేకూరుతుంది అన్న విషయం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటివరకు ఆ సామాజిక వర్గానికే తప్ప బీసీలకు ముఖ్యంగా మహిళకు మండల పగ్గాలు అవకాశం దక్కలేదు. ఇస్తే ఎలా ఉంటుందో చూడాలని ఎక్కువమంది కార్యకర్తలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరో వ్యక్తి సీనియర్ నాయకుడు పాతపాటి మధుసూదన్ రెడ్డి పేరు ప్రస్తావన వినిపిస్తోంది.ఏది ఏమైనా పార్టీలో ఉన్న అసంతృప్తులను,వర్గ విభేదాలను రూపుమాపేమన్న నమ్మకాన్ని మండలంలో కలిగించేందుకు ప్రజా గళం కార్యక్రమాన్ని విజయవంతం చేసి చూపించారు. ఏదిఏమైనా అందరికీ ఆమోదయోగ్యం కలిగిన వ్యక్తిని, ఒక్కింత ఆర్థిక బలం ఉన్న వారిని గుర్తించే పనిలో ఆనం ఉన్నారు అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.అలా చేయకుండా ఉంటే అసంతృప్తి రాగం తీవ్రమై పార్టీ అనే పుట్టిని ముంచేసే ప్రమాదం లేకపోలేదని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ తరహా పరిణామాల నేపథ్యంలో మండల టిడిపి పగ్గాలను చేభూనే వ్యక్తి ఎవరన్న విషయం ప్రస్తుతం సర్వత్ర ఆసక్తిని కలిగిస్తోంది.

## యువనేతకు ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన శుభాకాంక్షలు



**చేజర్ల, మేజర్ న్యూస్:**వైఎస్సార్సీపీ ఆవిర్భావం నుంచి వైఎస్సార్సీపీలో ఉంటూ విద్యార్థి విభాగం నుండి సోషల్ మీడియా, అనంతరం యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా ఎదిగిన యువనేత షేక్ ఎండీ రఫీ జన్మదినం సందర్భంగా ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సోమవారం రఫీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేక్ ను ఎమ్మెల్యే మేకపాటి సమక్షంలో కట్ చేసి రఫీ జన్మదినాన్ని జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేకు కేక్ తినిపించి తన ఆనందాన్ని పంచుకున్నారు. వైఎస్ కుటుంబానికి, మా కుటుంబానికి వీరవిధేయుడిగా ఉన్న రఫీ అష్టైశ్వరాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు.

## వావిలేటిపాడు ఇఫ్తార్ విందులో పాల్గొన్న కొండ్రెడ్డి

**- పెద్ద మసీదు ఇఫ్తార్ విందుకు హాజరైన కొండ్రెడ్డి, ఆనం**

**- వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల సూచనల మేరకు ఇఫ్తార్ లో పాల్గొన్న విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి**



**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు రూరల్ నియోజకవర్గంలోని 12 డివిజన్ వావిలేటిపాడులోని పెద్దమసీదులో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు సోమవారం సాయంత్రం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందుకు హాజరైన డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, స్థానిక ముస్లిం సోదరులతో కలిసి పవిత్ర రంజాన్ ప్రత్యేక ప్రార్ధనల్లో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొనేందుకు మసీదుకు విచ్చేసిన డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి తదితరులకు స్థానిక ముస్లిం సోదరులు ముస్లిం సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ముస్లిం సోదరులకు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తరపున ముందస్తు రంజాన్ శుభాకాంక్షలను విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మైనారిటీ నాయకులు చాన్, రషీద్, కరిముల్లా, సమ్మధ్,ఆన్సర్ బాషా, సాదిక్, అస్గర్ ,ఉమర్, ముదస్థర్, సలీం, యూసెఫ్, ముజాహిద్, కరీం, తదితలతో పాటు గున్నం చంద్రమౌళి, జీవియన్ నాయుడు, మాదా బాబు స్థానిక ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## వాలంటీరుపై ఫిర్యాదు కేసు నమోదు

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం కామిరెడ్డిపాడు గ్రామ సచివాలయానికి చెందిన సత్యాల ప్రసాద్ అనే వాలంటీర్ పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పార్టీ కార్యక్రమానికి వెళ్లి ఎన్నికల నియమావళి లో భాగంగా కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన చేసిన నేపథ్యంలో ఎంపీడీవో ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని సోమశిల ఎస్సై వి సుబ్బారావు తెలిపారు.

# మీ ఆశీస్సులు మాకు కావాలి

**- 2014లో ఏసుప్రభు దయతో మంత్రిని అయ్యా**

**- నెల్లూరు నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశా**

**- నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డిని గెలిపించండి**

**- నెల్లూరు జిల్లా క్రైస్తవ సంఘం కాపరుల ఆత్మీయ సమావేశంలో నారాయణ**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**మీ ఆశీస్సులతో 2014లో మంత్రిని అయ్యానని, ఫలితంగా నెల్లూరు నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశానని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టిడిపి అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.
సోమవారం నగరంలోని కేవీఆర్ పెట్రోల్ సమీపంలోని కస్తూరిభా కళా క్షేత్రంలో నిర్వహించిన నెల్లూరు జిల్లా క్రైస్తవ సంఘం కాపరుల ఆత్మీయ సమావేశంలో నెల్లూరు ఎంపీ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూరల్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఫాస్టర్లు, క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సంగీత సాయంత్రం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరులో పోటీ చేసి గెలవలకపోయినా నెల్లూరు గడ్డపై పుట్టి పెరిగినందుకు భారతదేశంలోనే అనేక నారాయణ విద్యా సంస్థలను స్థాపించానన్నారు. మొత్తం 28 రాష్ట్రాల్లో నారాయణ విద్యా సంస్థలు ఉన్నాయని సుమారు ఆరు లక్షల మంది విద్యార్థులు చదువులను అభ్యసిస్తున్నారని తెలిపారు. అలాగే సుమారు 50వేల మంది ఉద్యోగులు నారాయణ ఇనిస్టిట్యూట్‌లో పని చేస్తూ ప్రతీ నెలా 1వతేదీ జీతాలు తీసుకుంటూ ఆ 50వేల కుటుంబాలు ఎంతో ఆనందంగా...సంతోషంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. అనుకోకుండా ఆ భగవంతుడు ఏసుక్రీస్తు దయవల్ల మంత్రిని అయ్యాయనని, పుట్టిన గడ్డకి ఏదో ఒక చేయాలన్న మంచి ఉద్దేశంతోనే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో మాట్లాడి రూ. 5200 కోట్లు నిధులు తీసుకువచ్చి నెల్లూరు నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో మీరందరదూ సైకిల్ గుర్తుకి ఓటేసి. ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మీ అందరి ఆశీస్సులు మాకు రావాలన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే క్రైస్తవ సోదరులకి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

# జిల్లాలో పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి

**- ముమ్మరంగా తనిఖీలు...18 చెక్‌పోస్టుల ఏర్పాటు**

**- 1.96 కోట్లు విలువైన నగదు, మద్యం, బంగారు,వెండి సీజ్**

**- మీడియాలో ప్రకటనలకు అనుమతి తప్పనిసరి**

**- జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్**

**- ప్రజలు నిర్భయంగా ఓటు వినియోగించుకోవడమే లక్ష్యం : ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్**

**- మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ**



**నెల్లూరు, (మేజర్ న్యూస్)** భారత ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరినారాయణన్ పేర్కొన్నారు.

సోమవారం కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించేందుకు వారం ముందే ఎన్నికల ఏర్పాట్లు మొదలుపెట్టినట్లు చెప్పారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నట్లు చెప్పారు. కోడ్ ఉల్లంఘనకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సి%--%విజిల్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 257 ఫిర్యాదులు రాగా ఫిర్యాదు వచ్చిన 100 నిమిషాల్లోనే పరిష్కరించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో నగదు, మద్యం, ఇతర వస్తువుల తరలింపుపై ప్రత్యేక దృష్టిపెట్టామని, జిల్లావ్యాప్తంగా 18 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి గట్టి నిఘా పెట్టామన్నారు. జిల్లా సరిహద్దులు, ప్రధాన మార్గాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 1200 లీటర్లు రూ.7.50 లక్షలు విలువైన మద్యం, 92 లక్షల నగదు, 88 లక్షల బంగారు, వెండి, 7 లక్షలు విలువైన ఇతర వస్తువులను మొత్తం రూ.1.96 కోట్ల విలువైన సామాగ్రిని సీజ్ చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఈనెల 10 నుంచి ప్రతి నియోజకవర్గంలో 3 ఎస్ఎస్‌టి (స్టాటిస్టిక్స్ సర్వయివల్ టీమ్స్) బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఎంసిసి బృందాలు నిరంతరం కోడ్‌ను పక్కాగా అమలు చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు ఎం సి ఎం సి నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి అని కలెక్టర్ పేర్కొన్నారు. పత్రికల్లో పొలిటికల్ అడ్వర్టైజ్ మెంట్లు ప్రచురించే ప్రింటర్లు, కరపత్రాలు, పోస్టర్లు ప్రచురించే ప్రింటర్లు... ప్రచురించిన 48 గంటల్లో డిక్లరేషన్ ఫారమ్ లను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో అందజేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ యం. హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పెద్ద పత్రికలు, చిన్న పత్రికలు, పిరియాడికల్స్ పొలిటికల్ అడ్వర్టైజ్ మెంట్ ప్రింట్ చేస్తున్నాయని, అందుకు సంబంధించిన ఎంపెండిక్స్ - %ూ% మరియు %దీ%, పబ్లిషర్ ఆధార్ కార్డు, ప్రకటన, పాంప్లెట్, పోస్టర్ కాపీలతో పాటు సంబంధిత బిల్లు కాపీని కూడా జత చేసి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో గానీ, ఎం.సి.ఎం.సి. కార్యాలయంలో గానీ అందజేయాలని ఆయన తెలిపారు. అట్లు అందజేయని వారి విషయంలో సెక్షన్ 127%ూ% ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మాడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘనలపై ఇప్పటివరకు 27 కేసులు నమోదు చేసినట్లు కలెక్టర్ చెప్పారు.

**ప్రజలందరూ నిర్భయంగా ఓటు వేయడమే తమ ప్రధాన లక్ష్యం :ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్**

2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ నిర్భయంగా, స్వేచ్ఛగా భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును వినియోగించుకోవడమే ప్రధాన లక్ష్యంగా పోలీసుశాఖ పనిచేస్తుందని ఎస్పీ కె.ఆరీఫ్ హాఫీజ్ పేర్కొన్నారు. గ్రామాల్లో సీఐలు, ఎస్సైలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గ్రామపెద్దలతో మాట్లాడుతూ ఘర్షణలకు తావులేకుండా అన్ని ప్రశాంత వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక దృష్టిస్తున్నట్లు చెప్పారు. చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా పెట్టి ముమ్మరంగా తనిఖీ చేపట్టినట్లు చెప్పారు. ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా నూటికి 200శాతం ప్రశాంత వాతావరణంలో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా కృషి చేస్తున్నట్లు ఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా సమాచారపౌర సంబంధాల అధికారి కె సదారావు, డిపిఆర్‌వో టి.మోహన్‌రాజు, సమాచారశాఖ ఇంజనీర్ ఎ.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ వుడ్స్ ఇంగ్లీష్ పాఠశాలలో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు గ్రామ సమీపంలో ఉన్న ఈస్ట్ వుడ్స్ ఇంగ్లీష్ పాఠశాలలో ప్రిన్సిపాల్ జి సుధీర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉగాది ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు పాఠశాల చిన్నారులు సాంప్రదాయ దుస్తులలో సుందరంగా అలంకరింపబడి వచ్చారు పాఠశాల ఉపాధ్యాయునిలు షడ్రుచులతో శోభిత్తురుతున్న ఉగాది పచ్చడిని తయారుచేసి దేవునికి నైవేద్యంగా సమర్పించారు ఈ సందర్భంగా చిన్నారులకు ఉగాది యొక్క ప్రాశస్త్యాన్ని గురించి వివరించారు ఈ నూతన ఉగాది క్రోధినామ సంవత్సరంతో ప్రారంభమవుతుందని ఈ సంవత్సరం పరిస్థితుల్లో ఇబ్బందికరంగా ఉంటాయని ప్రజలంతా అప్రమత్తమై ఉండేలా చూడాలని జ్యోతిష్య శాస్త్రవేత్తలు తెలియజేసినట్లుగా వారికి తెలిపారు చిన్నారులు ఇప్పటినుండే శాంతియుతమైన మనస్తత్వాన్ని కలిగి ఉండి చదువు పైనే దృష్టి పెట్టి





క్రమశిక్షణాయతంగా మెలిగి భావి భారత పౌరులుగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మంజుల పై జున్ కౌసల్య స్రవంతి అరుణ రాణి పుష్పలత సునీత దేవయాని చిన్నారులు తదితరులు ఉన్నారు

# మళ్లీ వైఎస్సార్సీపీదే విజయం

## ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన

## వైఎస్సార్సీపీ నేత నేహా రెడ్డి



**నెల్లూరు, (మేజర్ న్యూస్)**రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి అద్భుత రీతిలో లభిస్తున్న స్పందనే ఇందుకు నిదర్శనమని వైఎస్సార్సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి కుమార్తె నేహా రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్, 19వ డివిజన్, మాగుంట లేఅవుట్ ఏరియాలో సోమవారం ఉదయం స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా నెల్లూరు అభివృద్ధికి ప్రత్యేకంగా రూపొందించిన ప్రత్యేక మేనిఫెస్టో ను ప్రతి ఇంటికీ అందించి అందులోని అంశాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని, ఏ ఇంటి తలుపు తట్టినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే తమ మద్దతు అని సంతోషంగా ప్రజలు చెబుతున్నారని అన్నారు. నెల్లూరు ను గ్రీన్ సిటీ గా అభివృద్ధి చేయడంతో పాటు, ఐటీ అభివృద్ధి, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మేనిఫెస్టోలో పొందుపరిచారని అలాగే నెల్లూరుకు ఎయిర్ పోర్టు రానుందని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే నెల్లూరు అభివృద్ధి సాధ్యపడుతుందని, అందకు ప్రజలందరి సహకారం కావాలని కోరారు. నెల్లూరు ఎంపీగా తన తండ్రి విజయసాయి రెడ్డిని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆదాల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో 19 వ వార్డు వైఎస్సార్సీపీ నేతల జల్లి కుమార్, వర్ల లక్ష్మీనారాయణ, పచ్చ రవి, 38 వ డివిజన్ కార్పొరేటర్ దాసరి అమృత, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సునంద,, పార్టీ మహిళా నేతలు మాధవి, సోమబిందు తదితరులు పాల్గొన్నారు.

## అసహజ పద్ధతుల్లో పండిస్తే కఠిన చర్య లు

## ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)**అసహజ, కృత్రిమ పద్ధతుల్లో పండ్లను తయారుచేసి విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ హెచ్చరించారు. స్థానిక చిన్న బజారులోని ఫ్రూట్స్ మార్కెట్ ను డాక్టర్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ దుకాణాల్లో కార్బైడ్ వినియోగించి కృత్రిమంగా పండిస్తున్న మామిడి, అరటి పండ్లను స్వాధీనం చేసుకుని నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా పండ్లలో తీపి చేరేందుకు, రంగు వచ్చేందుకు వినియోగిస్తున్న వివిధ రసాయనాలను కూడా గుర్తించి దుకాణాల యజమానులకు జరిమానాలు విధించారు. అసహజ పద్ధతుల్లో పండ్లను తయారు చేయడం, ఆహారాన్ని కల్తీ చేయడం, విక్రయించడం చట్టవ్యతిరేకమైన చర్యలని డాక్టర్ హెచ్చరించారు. ఫ్రూట్స్ మార్కెట్ అసోసియేషన్ సభ్యులు సహకరించి సమాచారం అందించాలని, నిబంధనలు ఉల్లంఘించే విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ హెచ్చరించారు.

# ఐదేళ్లలో అందరికీ అండగా ఉన్నాము.

**- నల్లపరెడ్డి కుటుంబంలో వివాదాలను సృష్టించారు.**

**- అన్ని సామాజిక వర్గాలకు సమ న్యాయం.**

**- రానున్న ఐదేళ్లలో మరింత మెరుగైన పాలన.**

**- నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి.**



**విడవలూరు మేజర్ న్యూస్.**ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఐదు సంవత్సరాలు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలకు అండగా నిలిచామని నెల్లూరు వైసిపి పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన విడవలూరులో ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తో కలిసి సోమవారం.ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లపరెడ్డి కుటుంబంలో వివాదాలు సృష్టించాలని కొందరు నాయకులు కంకణం కట్టుకున్నారని అయితే వారి కుట్రలు పనిచేయలేదని తెలిపారు కోవూరు నియోజకవర్గంలో నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని గుర్తు చేశారు ముఖ్యంగా నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి తనయుడుగా ఈ ప్రాంతానికి ప్రసన్నకుమార్ రెడ్డి సుపరిచితుడైనని ఆయన ఆధ్వర్యంలో ఇప్పటివరకు 22 కిలోమీటర్ల మేర విడవలూరు సిసి రోడ్లను నిర్మించుకోవడంతోపాటు 44 కోట్లు పెన్షన్లు 56 కోట్ల రూపాయల వరకు చిరు వ్యాపారులకు భరోసాను కల్పించడం జరిగిందన్నారు అంతేకాకుండా 93.8 కోట్లతో ముధవర్తి ముదివర్తిపాలెం మధ్య పెన్నా నదిపై కాజ్వే నిర్మాణానికి పునాది పడిందని గుర్తు చేశారు దీనివల్ల భూగర్భంలో జలాలు పెరిగి ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని గుర్తు చేశారు రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని ఎంపీగా నన్ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు తాను పార్లమెంటు అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని తనను గెలిపిస్తే ఢిల్లీకి వెళ్లి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు అలాగే స్థానిక నియోజకవర్గ సమస్యలను తన సమస్యలుగా భావించి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి కూడా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**నెల్లూరు విలన్ వేమిరెడ్డి.**

అరుంధతి సినిమాలు పశుపతి ఏ విధంగా విలన్ గా ఉన్నాడు నెల్లూరులో కూడా మనకు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విలన్ గా మారాడని కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఘాటుగా విమర్శించారు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కారణంగా జిల్లాలో ముగ్గురు వివాహితులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపణలు చేశారు ఆయన నిజ నిజాలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నాయని ఇవి ప్రజలకు కూడా తెలుపుతామని అన్నారు ముఖ్యంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు కోటీశ్వరులని వారు ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందని వారు భ్రమలో ఉన్నారని తెలిపారు వారిని కలవాలంటే వారి ఇంటికి ఉన్న నాలుగు గేట్లు కుక్కలు దాటి వెళ్లాలని అది జరిగే పని కాదని తెలిపారు మన మధ్యనున్న వేణుంబాక విజయసాయిరెడ్డి ప్రజలు మనిషి అని ఆయనను ఎంపీగా గెలిపించుకుంటే ఆయన ఎప్పుడైనా కలిసి తమ సమస్యలను తెలుపుతున్న పరిష్కరించుకోవచ్చునని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చక్రవర్తి కోవూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యువజన విభాగ నల్లపురెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి, నాయకులు రాజేంద్రరెడ్డి ,అచ్యుత్ రెడ్డి, నవీన్ రెడ్డి, నిరంజన్ బాబు రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శశి, లక్ష్మీనారాయణ రెడ్డి, మల్లికార్జున, తుమ్మల లక్ష్మయ్య ,తదితరులు పాల్గొన్నారు

# ఘరానా దొంగ అరెస్ట్



**మేజర్ న్యూస్:- బుచ్చిరెడ్డిపాలెం** పోలీసులు 16 దొంగతనం కేసులు ముద్దాయిని అరెస్టు చేసి సోమవారం విలేకరుల సమావేశంలో చూపారు. నెల్లూరు రూరల్ డిఎస్పి వీరాంజనేయరెడ్డి బుచ్చిరెడ్డిపాలెం లోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరాంజనేయరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో చైన్ స్నాచింగ్లు, స్కూటీ దొంగతనాలు చేసి మల్లెల దొర బుచ్చిరెడ్డిపాలెం పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి 12 బంగారు చైన్లు, ఏడు స్కూటీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ 15 లక్షల రూపాయలు ఉంటుందన్నారు ముద్దాయి తమిళనాడు కుప్పంలో పుట్టాడని అక్కడ నుంచి తల్లి అన్నతో ఢిల్లీకి వెళ్లి కూలి పనులు చేసుకుంటూ 10 సంవత్సరాల నుండి నెల్లూరుకు వచ్చి స్థిరపడ్డారని తెలిపారు. ఇక్కడ స్లాబ్ పగలగొట్టి పనులు చేస్తూ జీవిస్తున్నాడని తెలిపారు. మద్యం తాగే అలవాటు, పేకాట ఆడే అలవాటుతో అప్పులు చేసి వాటిని తీర్చేందుకు దొంగతనాలకు అలవాటు పడ్డాడని తెలిపారు. 2021 సంవత్సరంలో మల్లెల దొర నెల్లూరులోని రంగనాయకులపేట లో ఒక చైన్ లాక్కొని వెళ్ళగా మూడవ పట్టణ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారన్నారు. బెయిల్ పై వచ్చే జిల్లాలో 16 దొంగతనాలు చేశాడని తెలిపారు. ఒంటరి మహిళలను గుర్తించి వారి మెడలో బంగారు దండలు లాక్కొని వెళ్లడం షాపుల వద్ద తాళం వేయని స్కూటీలను గుర్తించి వాటిని మల్లెల దొర దొంగతనం చేస్తుంటారన్నారు. ఈ దొంగను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ హైమారావు, ఏ ఎస్ ఐ కే గిరిధర్, హెడ్ కానిస్టేబుల్ టి ఆదినారాయణ జి గంగాధర్ రావు కానిస్టేబుల్స్ పి సతీష్. ఎన్ అనిల్ కుమార్, కే సంపత్, పి నవీన్, సతీష్ లను జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ అభినందించి రివార్డులు ప్రకటించారని తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సుకు వింజమూరు నుంచి తరలిన.ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నేతలు

**వింజమూరు మేజర్ న్యూస్** ఎస్సీ వర్గీకరణ సాధనకై...ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులుమందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.ఎన్డీఏ కూటమి మద్దతుగా జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సుకు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం నుండి ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ ఆధ్వర్యంలో గుంటూరులో జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సులో భవిష్యత్ కార్యచరణలో భాగస్వామ్యం కావడానికి వింజమూరు మండలం నుండి భారీ ఎత్తున బయలుదేరిన వెళ్ళిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఎంఎస్ఎఫ్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,మొలబంటి మాలకొండయ్య,మల్లెల తిరుమలేశు మాదిగ,ఎంఎస్పీ మండల ఇన్చార్జ్ గోచిపాతల ఆనంద్ మాదిగ,ఎంఎస్పీ మండల కన్వీనర్ నీలం శ్రీనివాసులు,ఎమ్మార్పీఎస్ నాయకులు మొలబంటి సుధాకర్ మాదిగ,కుల్లూరి కొండయ్య మాదిగ, గంగపట్ల నాగరాజు మాదిగ,కప్పల చెంచయ్య మాదిగ,ఎం



ఏసు మాదిగ,ఎం మధన్ మాదిగ,జి రవీంద్ర మాదిగ,జి మురళి మాదిగ, మంగళ కిశోర్ మాదిగ,ఎం.వెంగళరావు మాదిగ,మరియు వారితో పాటు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు



ఉగాది శుభాకాంక్షలు
కలువాయి మండల ప్రజలకు,
టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు
గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు
టిడిపి మండల అధ్యక్షులు, కలువాయి మండలం.
గద్దం కిషోర్ రెడ్డి
నియోజకవర్గ కార్యదర్శి, వెంకటగిరి.
జగదల్ నాయుడు
నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు.
చల్లా విజయ భాస్కర్ రెడ్డి
మండల తెలుగు యువత అధ్యక్షులు, కలువాయి.
దిలకూరి ప్రసాద్
టౌన్ అధ్యక్షులు, కలువాయి


ఉగాది శుభాకాంక్షలు
ప్రియతమ నాయకులు,
నెల్లూరు పార్లమెంటు సభ్యులు,
నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి
శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారికి
23వ డివిజన్ ప్రజలకు,
వైసీపి నాయకులకు, కార్యకర్తలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది
శుభాకాంక్షలు
Ugadi
దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి (ఒరిస్సా)
23వ డివిజన్ కార్పొరేటర్, నెల్లూరు రూరల్.


ఉగాది
శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకులు
ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి
శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారికి
ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు,
టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది
శుభాకాంక్షలు
గార్లపాటి వేణుగోపాల్ నాయుడు
మాజీ ఉపమండలాధ్యక్షుడు,
మాజీ సర్పంచ్,
గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్
గార్లపాటి భాస్కర్ నాయుడు
మేనేజింగ్ డైరెక్టర్
ల్యాంకో గ్రూప్ ఆఫ్ కంపెనీ,
చైర్మన్ - గార్లపాటి ఫౌండేషన్
గార్లపాటి సుబ్బారావు
మేనేజర్ - ల్యాంకో కంపెనీ,
చెన్నై బ్రాంచ్,
గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్


ఉగాది శుభాకాంక్షలు
చామాదల, జలదంకి మండల ప్రజలకు,
టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది
శుభాకాంక్షలు
మునగాల వెంకటేశ్వర్ రెడ్డి
టిడిపి నాయకులు, చామాదల.
మునగాల తిరుమల రెడ్డి
మండల తెలుగు యువత అధ్యక్షులు,
జలదంకి మండలం.


ఉగాది శుభాకాంక్షలు
నాగులవరం గ్రామ, బోగోలు మండల ప్రజలకు,
టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది
శుభాకాంక్షలు
కంచర్ల మాధవి
గణేశం రమేష్ రెడ్డి
కంచర్ల కొండప్ప నాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆర్గనైజర్, మాజీ సర్పంచ్, నాగులవరం.
టిడిపి నాయకురాలు, బోగోలు మండలం.


ఉగాది శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకులు,
నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి
శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారికి
టిడిపి నాయకులు
శ్రీ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గారికి
23వ డివిజన్ ప్రజలకు, టిడిపి నాయకులకు,
కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది
శుభాకాంక్షలు
HAPPY UGADI
పాముూరు సుధాకర్ రెడ్డి
23వ డివిజన్ నాయకులు, నెల్లూరు రూరల్.


శ్రీ గంగమ్మతల్లి దేవస్థానం పడారుపల్లి నెల్లూరు రూరల్
నెల్లూరు జిల్లా ప్రజానీకానికి గంగమ్మతల్లి దీవెనలు
నిండుగా ఉండాలని కోరుకుంటూ.....
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
కాకుటూరు. శ్రీహరి (వి.ఆర్.ఓ)


శ్రీ దేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామివారి దేవస్థానము
పడారుపల్లి గ్రామం నెల్లూరు.
శ్రీ క్రోధి నామ సంవత్సరము సందర్భముగా స్వామి వారికి కళ్యాణము జరుగును
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
కళ్యాణోత్సవ ఉభయ కర్తలు
వర్మం శ్రీనివాసులు శ్రీమతి సాయి గార్లు మరియు కుటుంబ సభ్యులు
తెలుగు యువత అధ్యక్షులు, నెల్లూరు రూరల్ మండలం నెల్లూరు జిల్లా